# 'స్వంతలాభం కొంత మానుకుని'

డాక్టర్ లక్ష్మణరావు భార్యాపిల్లలతో అమెరికా నుంచి రాగానే కోనసీమ ప్రయాణం పెట్టుకున్నారు ఈసారి. ఏ రెండుమూడేళ్ళకో ఇండియా వస్తూనేవున్నా ఎప్పుడూ హైదరాబాదు అత్తవారింట్లో మకాం పెట్టడం, షాపింగులు, ఊర్లో బంధువులు, స్నేహితులతో లంచ్‌లు, డిన్నర్లతోనే శలవుకాస్తా అయిపోయేది. అన్నగారు పెద్దాయన విశాఖపట్నంలో వున్నారని ఓ నాల్గురోజులు అటు వెళ్ళి వచ్చేవారు.

ఈసారి ఇండియా రావడమే నాలుగేళ్ళయిపోయింది. అక్కగారి భర్తపోయి రెండేళ్ళయిపోయినా చూడనేలేదని ఈసారి అమలాపురం దగ్గర "కొత్తలంక"లో వున్న జానకమ్మగారిని చూడటానికి కుటుంబసమేతంగా ప్రయాణం అయ్యారు. పిల్లలు రామంటున్నా "ఇండియాలో విలేజ్ లైఫ్ చూపిస్తా, అత్తయ్య మిమ్మల్ని చూడాలంటూంది" అని ప్రయాణం కట్టించారు. ఈసారి ప్రతిసారిలా ఇరవై రోజులు కాక నలభై రోజులు శలవుమీద వచ్చారు. మెడిసిన్ చదువుతున్న రవళికి ఫైనల్ ఇయర్ పరీక్షలయ్యాయి. ఇప్పుడు పెళ్ళిచెయ్యకపోతే మళ్ళీ రెసిడెన్స్‌లో చేరితే మూడేళ్ళ వరకు రవళికి అసలు తీరికుండదు అన్న ఉద్దేశంతో కొన్ని మంచి సంబంధాలు దృష్టిలో పెట్టుకుని ఏదన్నా కుదిరితే వెంటనే చెయ్యాలన్న ప్లానుతో వచ్చారు— అక్కగారిని పరామర్శించటం అయ్యాక పెళ్ళి ప్రయత్నాలు మొదలు పెట్టడానికి నిర్ణయించుకున్నారు.

డైరక్ట్‌గా వైజాగ్ నించి టాక్సీ మాట్లాడుకుని బయలుదేరారు ఉదయమే. టాక్సీ కోనసీమలో ప్రవేశించగానే ఎటుచూసినా పచ్చదనం, పంటపొలాలు, పళ్ళ తోటలు, కాలవలు, కాలవ గట్లమ్మటే నిండుగా పెరిగిన కొబ్బరిచెట్లు ఒక్కసారిగా పరిసరాలన్నీ కలకల్లాడుతూ కనిపించాయి. "ఇండియాలో యీ మాత్రం పచ్చదనం యింకా ఈ ప్రాంతాలలో మిగిలివుందన్నమాట." స్వగతంలా పల్లెప్రవృత్తిని చూస్తూ అన్నారు లక్ష్మణరావు.

"ఈ రోడ్లు అవి బాగుచేసి మంచిరోడ్లు వేస్తే యూరప్‌లో కంట్రీసైడులా వుంటుంది" భార్య సుజాత అంది. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన ఆమె, పెళ్ళయిన పాతికేళ్ళకి ఆ ప్రాంతాలు చూస్తూండంతో ఆవిడకీ అంతా కొత్తగానే వుంది.

"డాడీ-ఓ సూపర్బ్-రాహుల్ అటుచూడు ఎన్ని జామకాయలో....అర్ అటుచూడు చూడు....చామంతితోట....అబ్బ పచ్చగా ఎంతబాగుందో! రవళి ఎక్సైటింగ్‌గా అంది.

"యా—మమ్మీ యాజ్ రైట్....ఈ రోడ్లు, దుమ్ముధూళి లేకపోతే యూరప్ కంట్రిసైడు అనుకోవచ్చు. "కంప్యూటర్ ఇంజనీరింగు చదువుతున్న రాహుల్ అన్నాడు. "అఫ్‌కోర్స్ యిలా రోడ్లమ్మట ఆవులు, గేదెలు వుండవనుకో, రవళి అటుచూడు గేదెలమీద పిల్లలు కూర్చుని ఆ కాలవలో ఎలా ఆడుతున్నారో...." ఆశ్చర్యంగా అన్నాడు, పిల్లలిద్దరికి ఆ దృశ్యాలన్నీ వింతగా వున్నాయి "ప్చ్.... ఇండియాలో అన్నీవున్నాయి. కాని, ఏదీ సరిగా మైన్‌టైన్ చెయ్యరు. మంచి గ్రీనరీ, అడవులు, నదులు, సరస్సులు, జలపాతాలు, రాజప్రాసాదాలు ఫారెన్‌లో వున్నవి ఇండియాలో ఏంలేవుగనక, కాని బాడ్‌లక్-యీ కుళ్ళు రాజకీయవ్యవస్థ, దేశంలో అవినీతి, లంచగొండితనం ఇండియాని పైకి ఎదగనీయకుండా కిందికీ దిగ లాగుతున్నాయి. మనుష్యుల్లో నిజాయితీ కొరవడితే ఏ దేశమూ పైకి ఎదగలేదు." ఆవేదనగా అన్నాడు లక్ష్మణరావు.

మాటల మధ్యలోనే ఊరు పొలిమేరల్లోకి ప్రవేశించింది టాక్సీ" స్వతంత్రం వచ్చి ఇన్నేళ్ళయినా మన పల్లెల స్వరూపాలు మారలేదు. పట్టణాలన్నీ జనంతో కిక్కిరిసిపోతున్నాయి. పల్లెలన్నీ ఖాళీఅయిపోతున్నాయి ఎప్పుడో ఏ ఇరవై, పాతి కేళ్ళక్రితమో పురుడు పోసుకున్న అక్కగారిని చూడడానికి సాయం వచ్చినప్ప టికీ, యిప్పటికీ ఊర్లో కరెంటు, టెలిఫోను స్తంభాలు తప్ప మిగతాది ఏం మారలేదనిపించింది లక్ష్మణరావుగారికి. నూతులదగ్గర స్నానాలు చేస్తూ బట్టలుతు క్కుంటూ, ఆడవాళ్లు బిందెలతో నీళ్ళుమోస్తూ ఇళ్ళముందు గిన్నెలుతోముతూ, పడిపోతున్న పెంకుటిళ్ళు, పూరిగుడిసెలు, యధేచ్ఛగా తిరుగుతున్న పశువులు, పందులు....అంతా వింతగా వుంది పిల్లలిద్దరికీ.

దుమ్ము రేపుకుంటూ లక్ష్మణరావుగారు చెప్పిన పెంకుటింటిముందు ఆగింది టాక్సి. హారన్ వినగానే జానమ్మ ఆరాటంగా, హడావిడిగా బయటకి వచ్చి టాక్సీ దిగిన తమ్ముడిని కౌగిలించుకుంది. "ఎన్నాళ్ళయిందిరా నిన్నుచూసి లక్ష్మణా.... ఇన్నాళ్ళకా నేను జ్ఞాపకం వచ్చాను" ఆవిడగొంతు రుద్ధమయింది. లక్ష్మణరావుగారు అక్కగారిని పొదివిపట్టుకుని "ఛా అదేమిటక్కయ్యా అలా అంటావు....ప్రతిఏడూ అనుకోడం, శలవు దొరక్కపోవడం, పిల్లల చదువులు ఎలాచెప్పు! అనుకున్నప్పుడల్లా రావడానికి ఇదేం దగ్గిరా....అమ్మ పోయినప్పుడు రావడంతప్ప మళ్ళీ ఎప్పుడొచ్చాను."

"ఏదో పోనీలే ఈసారన్నా వచ్చావు-మీ బావగారుంటే ఎంత సంతోషించే వారో...." పోయిన భర్తని తలుచుకుని కన్నీళ్ళు పెట్టుకుంది. "ఏమిటమ్మా, పెళ్ళయిన పాతికేళ్ళకి ఆడబడుచు యింటికి వచ్చావు" మరదలి భుజంమీద ఆప్యాయంగా చెయ్యి వేసింది. పిల్లలిద్దర్నీ ఆశ్చర్యంగా చూస్తూ "రవళీ,....ఏమిటే నువ్వేనా.... ఎంత పెద్దదానివయిపోయావు. డాక్టరువి కూడా అయిపోతున్నావు....రాహుల్ ....మీ నాన్నని మించిపోయావు పొడుగులో-అలా చూస్తున్నారేమిటి, అత్తయ్యని మర్చిపోయారా." అందర్నీ పలకరిస్తూ హడావిడి పడిపోతూ "రండి, రండి, బైట నిలబెట్టే మాట్లాడేస్తున్నాను."

ఈలోగా తెల్లపైజామా తొడుక్కుని, మల్లెపువ్వులాంటి కుర్తా చేతులు ముడుచుకుంటూ అప్పుడే స్నానం చేసినట్లు తడి తలతో వున్న మురళి లోపల్నుంచి గబగబవచ్చి "హలో మామయ్యా....అత్తయ్యా బాగున్నారా....హాయ్ రవళీ, యూ రోహిత్" రోహిత్‌ని దగ్గరికి లాక్కుంటూ ఓ చేత్తో మామయ్యకి షేక్‌హాండ్ యిస్తూ అందర్నీ పలకరించి "వెల్‌కమ్-వెల్‌కమ్...."అంటూ సామాను దించడానికి సహాయపడ్డాడు. రాహుల్ రవళీ యిద్దరూ చెరో షోల్డర్‌బ్యాగు తీసుకుంటుంటే "వుండనీయండి....అలా వుండనీయండి-పాలేరు తీసుకువస్తాడు. ఇండియాలో ఏం వున్నా లేకపోయినా మాకింకా ఈ దర్జాలున్నాయి. మా సామాన్లు మేం మోసుకోం"....తమాషాగా నవ్వి కళ్లెగరేసి జోక్‌చేసి...."అరే, అప్పిగా సామాన్లు లోపల పెట్టు" అని కేక వేశాడు. అంతా లోపలికి నడిచారు.

ఏదో పల్లెటూరి ఇల్లు, ధాన్యం బస్తాలు, చెక్క బల్లలు, ఇంటిముందు ఆవులు, గేదెలు అన్నీ వుంటాయనుకున్న అందరికి ఇంట్లోకి వెళ్ళగానే హాలులో సోఫాసెట్టు, టి.వి. రూములలో జంట మంచాలు, డైనింగ్‌టేబుల్, ఫాన్లు అన్నీ చూడగానే ఆశ్చర్యం అన్పించింది. "ఏమిటి ఆశ్చర్యంగా వుందా" పల్లెటూరిలో కూడా టి. వి. వుందా అని ... ఇంకేం వున్నా లేకపోయినా ఏదో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ధర్మమా అని టి.వి.లు ఊరూరా వెలిశాయి. కరెంటు వచ్చాక ఫాన్లు, నూతిలోంచి మోటారువంపు....ఏదో వున్నంతలో సదుపాయాలు చేసుకున్నాం...." మాట్లాడుతూనే చకచక వాళ్ళ సామాన్లు బెడ్‌రూములలో సర్దించాడు. ఆరడగుల పొడుగుతో, తెల్లగా బలిష్ఠంగా, చక్కని ఆరోగ్యవంతమైన మెరిసే పలువరుసతో, నొక్కులజుత్తు....అందంగా, ఆరోగ్యంగావున్న మురళిని చూసి "హాండ్‌సమ్ గై....అత్తయ్య పచ్చటి పసుపురంగు వచ్చింది ఇతనికి" అనుకుంది రవళి. మేనల్లుడిని చూడగానే ఇంప్రెస్ అయ్యారు లక్ష్మణరావుగారు.... "ఏం చేస్తున్నావు మురళీ యిప్పుడు...." ఆప్యాయంగా అడిగారు. క్రితంసారి చూసినపుడు ఇంటర్

ఫైనల్లో వుండేవాడు. ఇంకా అప్పుడు కుర్రతనం వీడని రూపం. ఇప్పుడు చక్కగా ఎంగ్‌మాన్‌రా కన్పిస్తున్నాడు అనుకున్నారు.

"బి. ఎస్సీ అగ్రికల్చర్ అవగానే మీ బావగారు పోగానేవచ్చి పొలాలు, తోటలు చూసుకుంటూ వుండిపోయాడు. పై చదువులు చదువుకోరా నాయనా, పొలాలు కావలిస్తే కౌలుకిచ్చేద్దాం అన్నా వినలేదు. చదివి ఉద్యోగంచేస్తే మాత్రం ఇంతకంటే వస్తుందా అన్నాడు. వీడికి "అమ్మ" అన్నా, ఈ "నేల"న్నా మమకారం అన్నయ్యా. వాడి అన్న ఏ నాడూ ఇంటినంగతి, మా నంగతి పట్టించుకోకుండా ఇంజనీరుఅయి అమెరికా పెళ్ళిపోయాడు. వీడిని వెళ్ళమన్నా వెళ్ళడు." కొడుకుని మురిపెంగా చూస్తూ కంప్లైంట్ చేసిందావిడ.

"అంతా అమెరికాలు వెళ్ళిపోతే ఇక్కడుండేదెవరమ్మా. అయినా మామయ్యా ఈ ఊరికి మకుటంలేని మహారాజుని, ఏడాదికి రెండు మూడు లక్షల రాబడి వచ్చే ఈ భూమిని నమ్ముకోవడంలో ఏం తప్పుంది....ఇదంతా వదులుకుని పరాయిదేశాలు పట్టిపోవడం ఎందుకు. అందులో నే చదివింది అగ్రికల్చర్. అంతా ఎవరి స్వార్థం వారు చూసుకుంటే తిండిగింజలు కూడా పండించే నాథుడెవడు....అయినా పాపం అమ్మకి కొడుకు అమెరికా వెళ్ళాడని చెప్పుకోడం కావాలి—నేనిలా పొలం పనులు చూస్తున్నానని చిన్నతనం—" నవ్వాడు.

"చిన్నతనం కాదన్నయ్యా....అవకాశం వున్నప్పుడు పై చదువులు ఎందుకు చదవకూడదు." "మురళి చెప్పింది కరక్ట మ్మా. అందరూ దేశాలు వదిలిపోతే ఎలా....అయినా వాడేం చదువుకోలేదా. డిగ్రీచేసి దానికి తగ్గపనేగా చేస్తున్నాడు. ఐ అగ్రి విత్ యూ మైబాయ్" అన్నారు లక్ష్మణరావుగారు భుజంతట్టి.

* * *

రెండు రోజు లుందామని వచ్చిన లక్ష్మణరావుగారి కుటుంబాన్ని వారం రోజులు కదలనీయలేదు. జానకమ్మ. మురళిల అప్యాయత, ఆదరణ! పిల్ల లిద్దరూ అయితే ఏనాడూ లేనంతగా ఇండియా విజిట్‌ని ఎంజాయ్ చేశారు. రవళి, రాహుల్ మురళితో తోటలు, పొలాలు, కాలవలు తిరుగుతూ.... కొబ్బరిబొండాలు తాగుడూ, జామకాయలుతింటూ, రోజుకో చోటికి పిక్నిక్ అంటూ, కాలవల్లో ఈతకొడ్తూ చాలా ఎంజాయ్ చేశారు. ఇంట్లో వున్నంతసేపు చెస్, కారమ్స్ ఆడుతూ అత్తయ్య చేసి పెట్టిన ఏనాడూ తినని చక్కిలాలు, అరిసెలు, మినపసున్ని రకరకాల పాతకాలం టిఫిన్లు లాగిస్తూ....ముగ్గురూ వాదించుకుంటూ, అరుచుకుంటూ, పరిగెడ్తూ....సాయంత్రాలు ఇంటిముందు షటిల్ ఆడుకుంటూ వాళ్ళకి ఆరురోజులు ఆరుగంటల్లా గడిచాయి.

రవళికి మురళిని చూస్తే ఏదో హీరోవర్షిప్ లాంటిది కలగసాగింది. పల్లె టూరిలో వున్న మురళి మాట్లాడని సబ్జక్ట్ లేదు- అతని దగ్గరున్న కలక్షన్ ఆఫ్ మ్యూజిక్ టేప్స్, రకరకాల ఇంగ్లీషు నవలలు అన్నీచూసి ఇంప్రెస్ అయింది. ఇటు బాలమురళిని ఎంజాయ్ చేయగలడు, అటు మైకెల్ జాక్సన్‌ని మెచ్చుకునే టేస్టు, ఇటు విశ్వనాథ నుంచి అటు యండమూరి నవలల గురించి డిస్కస్ చేయగలడు. టాల్‌స్టాయ్ మొదలు షిడ్నీ షెల్డన్ పుస్తకాలూ చదివి ఏ విషయం గురించయినా పూర్తి అథారిటీతో మాట్లాడగలిగే అతని వాక్చాతుర్యానికి, అతని సెన్సాఫ్ హ్యూమర్‌ని- స్థిరమైన అతని అభిప్రాయాలు, వ్యక్తిత్వాన్ని.... అన్నింటిని మించి దేశంపట్ల అతనికున్న అభిమానాన్ని, గౌరవాన్ని, కబుర్లు చెప్పడంకాక కార్యాచరణలో పెట్టిన అతన్ని మెచ్చుకోకుండా వుండలేకపోయింది. అతని మాన్లీనెస్‌కి, అతని సెన్సాఫ్ హ్యూమర్‌కి ఇంప్రెస్ అయిపోయి అమెరికాలో డాక్టర్ చదివే అమ్మాయిలా కాక అమలాపురంలో పుట్టిపెరిగిన అచ్చతెలుగమ్మాయిలా ఆలోచించడం, ఆకర్షణ పెంచుకోడం ఆమెకి తెలియకుండానే జరిగిపోయింది. అటు రాహుల్ అయితే "బావా బావా" అంటూ అతన్ని ఒక్కక్షణం వదలలేదు. అక్కగారు చేసి పెట్టిన రకరకాల పచ్చళ్ళు, కూరలతో సుష్టుగా భోంచేస్తూ భుక్తాయాసంతో సోలిపోయేవారు లక్షణరావుగారు. "ఈ వారంరోజులు పొట్టలు పగిలేట్టు తిన్నాం. ఈ వెయిట్ అంతా తగ్గడానికి రెండునెలలు డైటింగ్ చెయ్యాలి మేం" సుజాత అనేది. మేనల్లుడిని సునిశితంగా వారంరోజుల నుంచి గమనిస్తున్న లక్ష్మణరావుగారి మనసులో ఓ ఆలోచన మెదిలింది. ఉయ్యాల్లో పిల్లాడిని పెట్టుకుని తాము ఊరంతా వెతుకుతున్నట్లనిపించింది- తన మనసులో ఆలోచన భార్యతో చెప్పారు. ఆవిడ ఆశ్చర్యంగా చూసింది. అది జరిగేది కాదని, రవళి ఒప్పుకోదని అంది. కావలిస్తే రవళి అభిప్రాయం అడిగి చూడమంది. రవళి ఏ వాదన లేకుండా సిగ్గుపడి తలదించుకోడం చూసి ఈ పిల్ల తన కూతురేనా అని ఆశ్చర్యపోయారు ప్రతిదానికి "షిట్" రబ్బిష్ అని అర్ఘ్యాచేసే కూతురు ఇలా మారిందని తెల్లబోయారు.

అన్నగారు చెప్పింది విని జానకమ్మ ఆనందంతో తబ్బిబ్బయిపోయింది. అయ్యో అంతకంటేనా.... రవళి నా కోడలయితే.... ఇలాంటి బంగారుబొమ్మ నా కోడలయితే నాకింకేం కావాలి.... అంటూ చమర్చిన కళ్ళు వత్తుకుంది.

తల్లిలా ఆనందపడటంలేదు మురళి మామయ్యవంక ఆశ్చర్యంగా చూసాడు "ఆర్ యూ సీరియస్ అంకుల్" అన్నాడు నిశితంగా చూస్తూ.... "అఫ్‌కోర్స్.... ఇలాంటి విషయంలో జోకులు చెయ్యడానికి నేనేం చిన్నకుర్రాడినా.... ఇందులో ఇంత ఆశ్చర్యపడడానికి ఏముంది. వరస అయినవాడివి, నాకు నచ్చావు. రవళి

అభ్యంతరం చెప్పలేదు. ఇంక నీ అభిప్రాయం...." మురళీ ఓక్షణం అందరివంక చూసాడు." వద్దు అంకుల్.... ఇది జరగడం ఎవరికీ మంచిదికాదు.... రవళిలాంటి అందమైన, చదువుకున్న భార్య దొరకడం ఏ మగాడికన్నా అదృష్టమే. అందులో సందేహం లేదు. కాని మామయ్యా మీరొకటి సరిగా ఆలోచించలేదు. రవళి అంటే చిన్నపిల్ల అనుభవం లేదు. అమెరికాలో పుట్టి, అమెరికాలో పెరిగి పెద్దచదువులు చదివిన పిల్ల ఈ కొత్తలంకలో ఎలా అడ్జస్ట్ అవగలదనుకుంటున్నారు...."

"అంటే రవళీ నీకంటే ఎక్కువ చదివిందనా...." లక్ష్మణరావుగారు మధ్యలో అడ్డారు.

"ఛా.... అదికాదు, అంత నేరోమైండ్ నాకులేదు.... కాని మీ అమ్మాయి ఇక్కడి పరిస్థితులకి అలవాటుపడి బతకలేదు అని చెపుతున్నాను."

"పెద్ద నీవేగా దేశంకోసం త్యాగాలు చెయ్యాలి అని ఉపన్యాసాలు ఇచ్చావు ... అందరూ స్వ సుఖాలు చూసుకుంటే దేశం ఏమయిపోతుందని లెక్చర్లి చ్చావు. డాక్టరయి ఈ పల్లెలో ప్రాక్టీసు పెట్టాలన్న ఆలోచన నాకువస్తే ఇలా అంటున్నావేం." ఉక్రోషంగా అంది రవళి.

"మైడియర్ రవళీ, నిజంగా దేశభక్తి నీలోవుండి- త్యాగాలు చెయ్యగలిగిన నిబ్బరం నీకుండి అన్నమాట మీద చివరివరకు నిలబడగలనన్న మనోనిబ్బరం నీకుంటే, ఐ విల్ బి ది ఫస్ట్ టూ కంగ్రాట్స్యూ.... కాని లైఫ్ అంటే సరదాగా ఇలా పల్లెలో పిక్నిక్‌లా గడపడంకాదు. నాల్గురోజులు సెలవులకి సరదాగా మిమ్మల్ని తిప్పాకాని నేను రోజూ ఇలా వుండలేను. నాల్గురోజులు ఇవన్నీ చూసి నా మాటలకి కాస్త ప్రభావితురాలివయి తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే జన్మంతా తరువాత బాధపడ్తావు. చూడు రవళీ ఈ పల్లెలు మీ ఫారెన్ కంట్రీస్‌లా కాదు. అక్కడలా అన్ని సదుపాయాలుండవు. నీవు చిన్నప్పటినుంచి కంఫర్ట్సుకి అలవాటు పడిన దానివి. ఎ.సి.లు, హీటర్లు పంపుతిప్పితే చన్నీళ్ళు, వేన్నీళ్ళు, కార్పెట్లు, అడుగు బయటపెట్టడానికి మనిషికో కారు, శుభ్రమైన రోడ్లు, సివిలైజ్‌డ్ మనుష్యుల మధ్య పెరిగి నీకై నీవు కొన్ని స్వంత అభిప్రాయాలు, వ్యక్తిత్వం వున్న ఆడపిల్లవి. చక్కటి పరిసరాలలో, పరిశుభ్రమైన ఆస్పత్రులలో పనిచేసిన నీవు ఈ దుమ్ము, ధూళి, అశుభ్రత మధ్య చదువూ, సంస్కారంలేని బీదప్రజలకి డాక్టరుగా న్యాయం చేకూర్చగలవా. ఇప్పుడు మీరు లక్కీగా వింటర్‌లో వచ్చారు. సమ్మర్‌లో మాకు రోజుకు ఏడెనిమిది గంటలు కరెంటు వుండదు. వరసగా రాత్రిళ్ళు కరంటు పోతూనే వుంటుంది. ఉక్క, చెమట, దోమలమధ్య ఒక్కరోజు పడుకోగలవా- కారులేనిదే కాలు కదపనిదానివి కొన్ని రోడ్లమీద కారుకూడా వెళ్ళని పల్లెలకి వెళ్ళి వైద్యం

చేస్తావా. ఈ గ్రామ పెద్దలు గ్రూపులు, కక్షలు, కార్పణ్యాల మధ్య నీవుండగలవా. రవళీ లైఫ్ అందులో మేరేజ్ అంటే నాల్గురోజులు మనం సరదాగా తిరగడంకాదు. బరువు బాధ్యతలు! ఈ పల్లెలో వుండిపోయి డాక్టరుగా నీవు షైన్ అవనందుకు, ఎదగనందుకు అసంతృప్తి నిన్ను చుట్టుముట్టి పొరపాటు చేశాననుకోవచ్చు. ఈ మట్టి మనుష్యులకి వైద్యం చెయ్యడానికి చీదరించుకోవచ్చు కొన్నాళ్లపోతే. నీ పిల్లలకి మంచి స్కూళ్లు లేవని వెధవ ఊరు అని తిట్టుకోవచ్చు. నీ అసంతృప్తి నీ వైవాహిక జీవితాన్ని దెబ్బతీసి మనిద్దరికి నరకం సృష్టించవచ్చు. ఇండియాలో పుట్టి పెరిగినవారే పల్లెల్లో వుండక పట్టణాలకి ఎగబడుతున్నారు. రవళీ నేను మట్టిని నమ్ముకున్న రైతుని. రాత్రింబగల్లు చెమటోడ్చాలి! మట్టి, దుమ్ము ధూళితో పనిచేసే నన్ను చూసి నీ హీరోవర్షిప్ నాల్గురోజుల్లో కరిగిపోవచ్చు. రవళీ నేను ప్రాక్టికల్ మేన్ ని. నన్ను చేసుకునే అమ్మాయి ఈ పరిసరాల్లో అడ్జస్టవగలిగినదయి, శాంత సౌమ్యురాలయి అమ్మని అత్తలా కాక తల్లిలా ఆదరించే మనస్తత్వం.

('ఆంధ్రజ్యోతి' సచిత్రవారపత్రిక)
(1994 దీపావళి ప్రత్యేక సంచిక) ★

# కొడుకు ఖరీదు

అప్పుడే వాన వెలిసినట్లయింది! వాన బయటకాదు....ఇంట్లో! ప్రకాశరావు గారింట్లో! అప్పటికి గంటక్రితం భార్యాభర్త....అరగంట క్రితంనించి అత్తగారు, రెండో కోడలు సునీత మధ్య వాగ్యుద్ధం చెలరేగి చిన్నసైజు తుఫానుగా మారబోతూండగా కూరల సంచులతో స్కూటరు దిగి యింట్లో అడుగుపెట్టారు ప్రకాశరావుగారు. అప్పటికి తాత్కాలికంగా వాన వెలిసినట్టు నిశ్శబ్దం అయింది. మామగారిని చూసి చిన్నకోడలు సునీత విసవిస గదిలోకి వెళ్ళిపోయింది. పెద్ద కోడలు పద్మ తల వంచుకు వంటగదిలోకి నడిచింది. రెండో కొడుకు అజయ్ ఎర్రబడ్డ మొహం తండ్రికి చూపడం యిష్టంలేనట్టు పేపరు మొహానికి అడ్డు పెట్టుకున్నాడు. భార్య కమలమ్మ ఆవేశంగా ఎగిరిపడుతున్న గుండెలతో. ఎర్రబడిన మొహంతో భర్తవంక చురచుర చూసింది. యింట్లో అడుగుపెట్టగానే ఎదురయిన వాతావరణం

వుంది కాస్త చదువుకుని, ఇల్లు, సంసారం, పిల్లల్ని చూసుకునే ఆడపిల్ల నాకు కావాలి. ఆకాశానికి నిచ్చెనలు వేసి బోర్లాపడేతత్వం నాకులేదు. రవలీ నేను అన్నదంతా అర్థంచేసుకో. రాత్రంతా ఆలోచించు. బాగా ఆలోచించి ఇక్కడ ఇమడ గలనన్న కాన్ఫిడెన్స్ నీకుంటే నాకేం అభ్యంతరం లేదు"....అందరూ కొద్దిక్షణాలు మౌనంగా వుండిపోయారు. రవళి తలదించుకుంది.

"ఐథింక్.... బావ చెప్పింది కరక్ట్....రవళీ.... ఐ డోంట్ థింక్ యూకెన్ అడ్జస్ట్ ఇన్ దిస్ ప్లేసెస్ ఫరెవర్...." రాహుల్ చిన్నవాడయినా ముందుచూపుతో అన్నాడు. లక్ష్మణరావుగారు నిట్టూర్చారు. ఆలోచిస్తే మురళి చెప్పింది నిజమే అనిపిస్తూంది. నేను ఇంతదూరం ఆలోచించ లేదు. మురళీ పోనీ నీవే అమెరికా ఎందుకు రాకూడదు. మేం సిటిజన్స్‌మి కనుక వీసా అది నీకేం ప్రాబ్లమ్ వుండదు." లక్ష్మణరావు అన్నారు. రవళి తలెత్తిచూసింది ఏం చేస్తాడో అన్నట్టు. మురళి అరక్షణం ఆలోచించలేదు జవాబుకి" లేదు మామయ్యా, అమెరికా వెళ్ళే ఉద్దేశం వుంటే అమ్మ చెప్పినపుడే వెళ్ళేవాడిని. ఈ వయసులో అమ్మని ఒంటరిగా వదిలి రాలేను. నా అవసరం తీరాక ఆవిడని వంటరిచేసి వెళ్ళడం, పుట్టి పెరిగిన ఈ నేలని వదలడం ఒకటే అన్పిస్తుంది. కన్నవాళ్ళు మనల్ని ప్రయోజకుల్ని చేశాక వాళ్ళ ఖర్మానికి వాళ్ళని వదిలి మనస్వార్థం చూసుకోడం ఎంతనేరమో, మనం ప్రయోజకులయిన ఈదేశాన్ని వదిలివెళ్ళడమూ అంతే నేరం అనిపిస్తుంది. అమెరికా వెళ్ళని, వెళ్ళలేని ప్రతివాడు అనే చాతకాని మాటలు, దేశభక్తి మేలు అనుకోవద్దు ఇది నిజమే ఈ దేశం బీదది! తక్కిన దేశాల్లా పురోగతి అంతగా సాధించలేదు. ఈ దేశంలో అనేక లొసుగులున్నాయి. ప్రతిభక్తి గుర్తింపు లేదు. నీతి నిజాయితి మనుషుల్లో లేదు. అవినీతి, అరాచకం తాండవిస్తుంటే టు డే ప్రాబ్లమ్స్ అంటే నీళ్ళు, కరెంటు, రోడ్లు, పిల్లల చదువులకి సీట్లు, రకరకాల ప్రాబ్లమ్స్ వున్నాయి, కాదనడంలేదు. కాని పెంచి పెద్దచేసిన తల్లి రోగిష్టిదని ఆవిడ ఖర్మానికి ఆవిడని వదిలేయడం ఎంత అమానుషమో— రోగగ్రస్తమయిన మనదేశాన్ని అందరూ కల్సి బాగుచేసుకోక ఎవరిస్వార్థం వారు చూసుకుని దేశం వదిలి వెళ్ళిపోవడమూ అంతేనేరం. చదువుకున్న ప్రతివాడు దేశాలు పట్టిపోతే కొన్నాళ్ళకి దేశం ఏమవు తుంది! ఇప్పటికే బ్రైన్‌డ్రైన్ అవుతుంది. కొన్నేళ్ళకి థర్డ్‌రేట్ తెలివి మిగులు తుంది ఈ దేశంలో చాతకానివాడి మాటలు అనుకోవచ్చు మీరు. కాని నా అభిప్రాయం ఇది. స్థిరంగా అన్న మేనల్లుడిని మెచ్చుకోలుగా చూశారు.

"ఐయామ్ ప్రౌడ్ అఫ్‌యూ మురళి. నీ వింత ఫ్రాంక్‌గా మాట్లాడి, మాట్లాడి నది ఆచరణలో పెట్టగలిగిన నిన్నుచూసి మేం తలదించుకోవాలి. మాతరం అయిపో యింది. కనీసం నీ తరంలో కొందరయినా నీలా ఆలోచిస్తే ఈ దేశానికి భవిష్యత్తు

వుంటుందని ఆశిస్తాను. నీలాంటివాళ్ళే దేశాన్ని ముందుకు నడిపిస్తారని ఆశిస్తాను." మేనల్లుడి భుజం తట్టారు....రవళి మౌనంగా లోపలికి వెళ్ళిపోయింది.

* * *

మరునాడు....టాక్సీ ఎక్కేముందు రవళి మురళి చెయ్యిపట్టుకుంది. బావా థాంక్స్.... నీ సలహాకి నా కృతజ్ఞతలు. రాత్రంతా ఆలోచించాను. నీ మాటలు విన్నాక అనుకోడంతప్ప, ఆచరించగలిగే విల్ పవర్ నాకుందని అనిపించలేదు. ఏదో నీ వన్నట్టు నీ మాటలకి ప్రభావితురాలినయి ఏదో పెద్ద ఆశయం, త్యాగం అనుకుని ఏదో చెయ్యాలను కున్నానుగాని అదంతా చేసేశక్తి నాకుందనిపించలేదు. తొందర పాటు నిర్ణయాలు తీసుకుని నీవన్నట్టు నీ లైఫ్ పాడుచేసేదాన్ని మురళీ అయామ్ ప్రౌడ్ ఆఫ్ యూ... థాంక్స్ వన్స్ అగైన్".... పట్టుకున్న గొంతుతో అని మురళి చేయి గట్టిగా నొక్కివదిలింది. మురళి నవ్వి ఆప్యాయంగా రవళి భుజంచుట్టూ చెయ్యివేసి ఎక్కించాడు. టాక్సీ కదిలింది.

★